నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 21 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 21, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES



నగర పోలీస్ కమిషనరేట్‌లో కోర్టు నిర్వహిస్తున్న సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

## రౌడీషీటర్లూ.. ప్రవర్తన మార్చుకోండి

ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ పవర్స్ వినియోగించిన సీపీ

రెండు గ్యాంగ్‌ల కేసుల విచారణ

2



కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మైన్ స్పేస్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్లు, అండర్ పాస్

# అప్పులు కాదు.. చెక్కుచెదరని ఆస్తులు

ఎనిమిదిన్నరేండ్లలోనే చక చకా నిర్మాణాలు

« హైదరాబాద్ మహానగర భవిష్యత్‌కు పెట్టుబడులు »

**హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా** మార్చే చర్యల్లో భాగంగా ఎన్నడూ లేని విధంగా మౌలిక సదుపాయాల కల్పనకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. అప్పులు తెచ్చినా.. భవిష్యత్ తరాలకు చెక్కు చెదరని ఆస్తులను చకచకా నిర్మించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క ఫ్లైఓవర్ నిర్మాణానికి ఏండ్లకు ఏండ్లు సమయం పడితే.. కేసీఆర్ ప్రభుత్వంలో కేవలం ఎనిమిదిన్నరేండ్లలోనే 36 ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువచ్చారు. 2015లో రూ.5112.36 కోట్ల అంచనా వ్యయంతో 47 ప్రాజెక్టులు చేపట్టగా.. 36 ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఇందులో 20 ఫ్లై ఓవర్లు, ఐదు అండర్‌పాస్‌లు, ఏడు ఆర్వోబీ/ఆర్‌యూబీలు, కేబుల్ బ్రిడ్జి, మరో మూడు ఇతర ప్రాజెక్టులు అందుబాటులోకి తెచ్చి ట్రాఫిక్ సుడిగుండాలకు శాశ్వత చెక్ పెట్టారు. **- సిటీబ్యూరో, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ)**

4

ఉమ్మడి రాష్ట్రంలో ఏండ్లకు ఏండ్లుగా ప్రాజెక్టులు

కేసీఆర్ ప్రభుత్వంలో ఏకంగా 36 ప్రాజెక్టులు అందుబాటులోకి

## బడా బకాయిదారులకు రెడ్ నోటీసులు

ఆస్తి పన్ను వసూలులో జీహెచ్‌ఎంసీ స్పెషల్ డ్రైవ్

15 రోజుల్లో స్పందించకుంటే ఆస్తులు స్వాధీనం

నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించాలని కమిషనర్ ఆదేశాలు

సిటీబ్యూరో, డిసెంబర్ 20 (నమస్తే తెలంగాణ) : ఆస్తిపన్ను వసూళ్లలో మరింత వేగం పెంచాలన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ ఆదేశాలతో రోజు వారీ టార్గెట్స్‌పై అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. గత ఏడాది ఇదే సమయానికి నిర్దేశిత లక్ష్యంలో రూ.1360 కోట్ల పన్ను వసూలు అయితే ఈసారి రూ. 1200కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఈ నేపథ్యంలో 30 సర్కిళ్లలో బకాయిదారులను చిట్టాను సిద్ధం చేసి వారికి రెడ్ నోటీసులు జారీ చేసేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపింది. మొదటి విడతలో ప్రభుత్వ శాఖలకు లేఖలు రాయడం, పెద్ద మొత్తంలో బకాయి పడిన యజమానులకు రెడ్ నోటీసులు జారీ చేయనున్నారు. 15 రోజుల్లోగా స్పందించని యాజమాని ఆస్తులను స్వాధీనం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




## నగరంలో ఒకే రోజు 6 కరోనా కేసులు



సిటీబ్యూరో, డిసెంబరు 20 (నమస్తే తెలంగాణ) : నగరంలో మరోసారి కరోనా కేసులు పెరుగుతున్నాయి. బుధవారం ఒకే రోజు 6 కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య, ఆరోగ్యశాఖ బులిటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం రోగులందరి ఆరోగ్యం నిలకడగానే ఉందని, హోమ్ ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు. కేసులు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే జనావాసాల మధ్యలో తిరగకుండా హోమ్ ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక రోగులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.




## సిటీ బస్సుల్లో ఓవర్ లోడ్

మహాలక్ష్మికి తుక్కు బస్సులే దిక్కు!

అతి ప్రమాదకరంగా మారిన ఆర్టీసీ బస్సులు

స్టాపులలో ఎక్కడం దిగడమే కష్టంగా మారిన వైనం

ప్రయాణికులకు సరిపడా లేని సిటీ బస్సులు..

1000 పైగా స్క్రాప్ బస్సులే ఆర్టీసీకి దిక్కు..

కొత్త బస్సులపై ఊసెత్తని రాష్ట్ర సర్కారు..

5